Regd.No.
A. PN. 11
సంపుటి: 56
సంచిక: 29

జిల్లాలైను

స్థాపకులు : నెల్లూరు వేంకట్రామనాయుడుగారు

సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

19-7-88
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

తెలుగు గంగ వివాదం ప్రతిపక్షాల సృష్టా?

కర్ణాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే అధ్యక్షతన జరిగిన కర్ణాటక మంత్రివర్గ సమావేశంలో తెలుగుగంగ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని నిర్ణయించడం, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఢిల్లీలో ప్రధాని రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లడం, ఆ తర్వాత ఇరువురు ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశమై ఈ సమస్యపై చర్చించడం, ఆ తర్వాత ఇరువురు ముఖ్యమంత్రులు ఉమ్మడిగా విలేకరుల సమావేశం నిర్వహించడం, ఆ సమావేశంలో ఇరువురు ముఖ్యమంత్రులు ఈ సమస్యపై ఉమ్మడి ప్రకటన చేయడం, ఆ ప్రకటనలో ఈ సమస్యను ఇరువురు ముఖ్యమంత్రులు కలిసి పరిష్కరించుకోవాలని నిర్ణయించడం, ఆ నిర్ణయం ప్రకారం ఇరువురు ముఖ్యమంత్రులు ఈ సమస్యపై చర్చించడానికి ఈ నెల 21వ తేదీన బెంగుళూరులో సమావేశం కావాలని నిర్ణయించడం, ఈ సమావేశానికి ముందే ఈ సమస్యపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించడానికి ఈ నెల 14వ తేదీన బెంగుళూరులో సమావేశం కావాలని నిర్ణయించడం, ఈ సమావేశానికి ముందే ఈ సమస్యపై ఇరు రాష్ట్రాల ఇంజనీర్లు చర్చించడానికి ఈ నెల 12


మన ఇంటి పెరట్లో కరెంట్ తయారుచేసుకోవచ్చునట!

ఇంటింటా చెట్టుమొక్కలతో ఇంటిగాక లాగానే, ప్రతిఇంటా ఒకమిని హైడల్ పవర్ స్టేషను నెలకొల్పుకోగల అద్భుత ప్రక్రియను కనిపెట్టాడు నెల్లూరు యువ శాస్త్రవేత్త డాక్టర్ జగదీశ్

ఐ ఆర్ కాలేజి అనే విశ్వకళాశాలలో ఏకకృషితో చేస్తున్న కాలం గడిచే, ఈ యువకుడిలో ఇంతటి శాస్త్రజ్ఞానం, కల్పన. మేధస్సు వున్నాయన్న విషయం నెల్లూరీయులలో చాలా కొద్దిమందికే తెలుసు. కాని అంతర్జాతీయ

గాలిమరలం పరిశోధనరంగంలో పాశ్చాత్యమైన స్థానం పొందిన డాక్టర్ జగదీశ్ పెరట్లో కరెంటుత్పత్తి చే

ప్రక్రియ ఇది. దీనికి ఆయన 'పవర్ ఫ్రం వంపడ్ వాటర్' అని పేరు పెట్టారు వ్యవసాయ పంపుసెట్ల నుంచి కరెంటు



మత్తుకూరులో ప్రదర్శించిన కరెంటుత్పత్తి పరికరం

ప్రక్రియను కనిపెట్టడంలో ఆశ్చర్యమూ లేదు: అద్భుతమూ కాదు.

చాలా విలువైన, ప్రయోజనకరమైన ఉత్పత్తిచేయడం దీని లక్ష్యం. దేశంలో ప్రస్తుతం 61 లక్షల 77 వేల 477 ఎలక్ట్రిక్ మోటార్లు పనిచేస్తున్నాయట! ఇంతకురెట్టింపుసంఖ్యలో డీజెల్ ఇంజన్లు కూడా వాడకంలో వున్నాయి. వీటిమంచి వచ్చేనీటికి కరెంట్ ఉత్పత్తిచేసే శక్తి వుందట.

దీనికోసం డాక్టర్ జగదీశ్ ఒక చిన్న పరికరం రూపొందించారు. రెండడుగుల వ్యాసార్థంతో చేసిన ఇనుపచక్రం ఒక దానికి, బక్కెట్లు బిగించారు. రైసు మిల్లులలోవాడే బక్కెట్లు ఇందుకుపయోగ పడుతాయట. ఈ చక్రాన్ని బాల్ బేరింగు లతో కూడిన స్టాండ్ పై అమర్చారు. ఈ చక్రానికి ఒక షాఫ్ట్ బిగించి, దానికి రెండోప్రక్క పుల్లీ ఒకటి తగిలించారు. స్టాండుపైన ఒక జెనరేటర్ పెట్టి, పుల్లీకి దాన్ని కలిపారు పై బొమ్మలో వున్న పరికరం ఇదే:

దీన్ని వ్యవసాయ పంపుసెట్లదగ్గర వుంచాలట: పంపుమంచి వచ్చేనీళ్ళు ఈ పరికరంలోని బక్కెట్లపై బడుతాయట. దానివల్ల చక్రము, దానితోపాటే జనరే టరు తిరుగుతాయి. ఈ పరిభ్రమణంలో కరెంటు ఉత్పత్తి అవుతుంది.

పైబొమ్మలో కన్పించే జనరేటర్ నుంచి 150 వాట్ల డి. సి. కరెంటు ఉత్పత్తి అవుతూంది. ఈ కరెంటును బ్యాటరీలో నిల్వచేసుకోవడంకాని లేదా నేరుగా వినియోగించుకోవడంకాని చేసు కోవచ్చునట. ఎ. సి. కరెంటుగాకూడా దీన్ని మార్చుకోవచ్చునట.

ఈ పరికరంతో డాక్టర్ జగదీశ్ మొన్న ఆదివారం ముత్తుకూరులోని ఒక

—కొనత 10వ పేజీలో

నెల్లూరు యువ శాస్త్రవేత్త అద్భుత పరిశోధన

స్థాయిలో డాక్టర్ జగదీశ్ ప్రతిభకు పొందిన ప్రాచుర్యం చూస్తుంటే బాగా అనిపిస్తుంది.

డాక్టర్ జగదీశ్ గాలిమరల శాస్త్రవేత్త. గాలిమరలలో జలోత్పత్తి విషయమై ఆయనచేసిన పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అమెరికా కెనడా పశ్చిమ జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్ ఆస్ట్రియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో ప్రతిష్ఠాకరమైన శాస్త్ర పరిశోధనా సంస్థలు డాక్టర్ జగదీశ్ ను తమ సభ్యుల్ని సమర్పించి, గౌరవించాయి. హాలెండ్ వంటి దేశాలు ఆయన్ను గౌరవ సంహాదారుడిగా వినియోగించుకున్నాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మనుబోలు

ఇందువలన యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది తెలుప బడిన నెంబర్ల గలవారి వ్యక్తులు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మను బోలు వారివద్ద బంగారు నగలపై అప్పు తీసుకొని అంతవరకు చెల్లించ నందున 27-7-85 తేది, మధ్యాహ్నం 3 గంటల మొదలు బ్యాంకు ఆవరణమునందు బహిరంగముగా వేలముద్వారా విక్రయించబడును. వేలమువలన కలుగు నష్టములకు బ్యాంకువారు బాధ్యులుకారు, ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు సమయమందు తెలుసుకొనవచ్చును.

Pgl. 4/13A
Agl. 4/204, 220. 236, 238

బ్రాంచి మేనేజరు.

నెల్లూరు మునిసిపాలిటి

R C. 4078/85 F 2 Dated 16-7-85

ఎరువుల వేలము నోటీసు

కృష్ణాపట్నం రోడ్డు కంపోస్టు డిపో మరియు వరుకూరు రోడ్డు కంపోస్టు డిపోలో 1984-85 సం॥ తయారుకాబడిన ఎరువులు గుత్తలము తేది 22-7-85 సోమవారం, ఉదయం 9 గం॥కు పురపాలక సంఘ కార్యా లయములో బహిరంగముగా వేలము వేయబడును.

సదరు వేలములో పాల్గొనదలచినవారు లాటు ఒక్కొక్కటికి రూ. 100/-లు ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును, మిగతా వివర ములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును,

జి.ఎల్. నరసింహం
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి

పినాకిని తీరం

"పాడరా నెల్లూరు కీర్తి గౌరవము"

"ఏదేశమేగినా ఎందుకాలిడినా పాడరా నీ నెల్లూరు కీర్తి గౌరవము పలకరా నెల్లూరీయుల రమ్యచరితలు"

ఏ నాలుగు దశాబ్దాల క్రితమో నెల్లూరు వారి చదువుల సరస్వతిని సేవించి, దేశదేశాలు తిరిగి, ఢిల్లీలో స్థిరనివాస మేర్పరచుకున్న జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చి గౌరవ డైరెక్టరుగా వుంటున్న ప్రొఫెసర్ కందాడై శేషాద్రి చేస్తున్న నెల్లూరు కీర్తిగానమే పైమూడుచరణాలు.

శ్రీ శేషాద్రి నెల్లూరు రంగనాయకుల పేటీయుడు; బహుశా 1946 ప్రాంతంలో వి. ఆర్. కాలేజి నుండి బి. ఎ. డిగ్రీ పుచ్చుకున్నవ్యక్తి; బహుశా ఆ తర్వాత ఆయన నెల్లూరుతో భౌతికంగా సంబం ధాన్ని కోల్పోయారనుకుంటాను, విద్యార్థిగా శేషాద్రిలోని చురుకుదనం, వైశిష్ట్యం, స్నేహపాత్రత ఈనాటికీ నాకు మరపురావు. వయసుతో మనిషి ఆకారంలో ఎంతోమార్పువచ్చివుంటుంది కాని, ఆ లద్దపు పైజమా, లాల్చీతో సన్నగా చలాకీగా పొడవుగా వుండిన ఆ శేషాద్రి ఆకారరూపమే నాకు కన పడుతుంది. శేషాద్రి అప్పుడు కమ్యూ నిస్టు అభిమాని.

నెల్లూరుకు ఇంత దీర్ఘకాలంపాటు దూరమైన శేషాద్రిలో నెల్లూరుపట్ల అను రక్తి మొక్కబోకుండా, చెక్కుచెదర కుండా వున్నదంటే ఆశ్చర్యం కలుగు తుంది. ఆయన్ను చూచి నెల్లూరీయుల మైన మనం స్ఫూర్తి పొందవలసి వుందేమోననిపిస్తుంది. శేషాద్రి "నెల్లూరు ముచ్చట్లు" అనే శీర్షిక క్రింద తన నెల్లూరు జ్ఞాపకాలను పొందు పరచారు; తెలుగులోనే వ్రాశారు; అందు లోని కొన్ని అంశాలు అత్యంత ఆసక్తి దాయకంగా వున్నాయి; కొన్ని అభిప్రా యాలు, అభివర్ణనలు అద్భుతంగా వున్నాయి, వి. ఆర్. హైస్కూలు టీచర్లు, వారి స్వభావాలను గూర్చిన శేషాద్రివ్రాత ప్రత్యేకంగా చెప్పదగి వుంది విశ్వవిధంగాలని ఒక సైన్సు టీచరు; విద్యార్థులకు పేరుపెట్టి పిలవడం అలవాటులేదట; 'కసేమ్మంతోనే పిల్చే వాడట; ఒక మంగలి కులస్థుడైన విద్యా ర్థిని వర్బర్ జనరల్ అనేవాడట; అట్లనే రామదాసు అయ్యంగార్ సైకిల్ అ రూపకమ శేషాద్రి అభివర్ణించారుగదా— శేషాద్రిలోని సహజ చమత్కారానికి, వ్యంగ్యధోరణికి నిదర్శనంగా వుంది. ఇటువంటి అంశాలున్నో అనుమతిస్తే, శేషాద్రి ముచ్చట్లలోని కొన్ని భాగాలు వరుసగా ప్రకటిస్తాం.

నెల్లూరువట్ల శేషాద్రి అభిమానం నన్ను ముగ్ధుణ్ణిచేసింది; అదే ఈవ్రాతకు ప్రేరణ.

జైపాల్ నుండి 'రెడ్డి' తొలగిస్తే?

జనతాపార్టీ జిల్లాక ప్రాంతాల కతీత మైన అదర్శవంతమైనదనే పేరుకోసం కాబోలు, జనతాపార్టీ తమ పార్లమెంటు సభ్యులను తమ పేర్లచివర తమ తమ కులాలను సూచించేపదాలను తొలగించ వలసిందిగా సలహా యిచ్చినట్లు వార్త. ఈ సలహా అమలుచేసినట్టే జనతాపార్టీ ఎం. పి శ్రీ జయపాల్ రెడ్డి వుట్టి జయ పాల్ అయిపోతారు,

రెడ్డి టైటిల్ ను తీసివేసినందువల్ల మునిగిపోయేది లేదుకాని; నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు ఒక ఇబ్బంది వుంది: జైపాల్ అనేవారికి, మార్చి ఎన్నికల సందర్భంలో కావలిలో జరిగిన ప్రజాస్వామ్య తె. గు. దేశం అభ్యర్థి పొలకుర్తి కోటయ్య హత్యకు సంబంధించిన కేసులో మొదటి ముద్దాయి అయిన కత్రెద్దుల జయపాల్ యేమోనని మొదట పొరపాటు పడవలసివస్తుంది; తర్వాత కలతెలుసుకుంటారనుకోండి.

పేరుచివర కులాన్ని తెలిపే పదాలను పెట్టుకోవడం చట్టవిరుద్ధం చేయాలని పలలైదేళ్ళ క్రితం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వర్రికాళం పంతులుగారి మంత్రివర్గంలో చీఫ్ పార్ల మెంటరీ సెక్రెటరీగా వుండిన కే. కే. తెన్నేటి విశ్వనాథం ప్రయత్నించారు.

—కొనత 10వ పేజీలో

GENELEC LIMITED

భారతదేశంలో నమ్మదగిన యేకైక బ్యాటరి



Exide
Sets the Pace

ఆథరైజ్డ్ సేల్స్ అండ్ సర్వీస్ డీలర్

ఇండస్ట్రియల్ డీజిల్స్ ప్రై. లి

ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు - 524001

ఫోన్స్ : 3436 & 3445

జిమ్మార్‌రైతు

ఘర్షణ తగదు!

కృష్ణ జలాలను పంచుకోవడంలో ఆంధ్ర - కర్ణాటక ప్రభుత్వాల మధ్య తలెత్తిన తగాదాను పెంచే పుర్‌స్టావ్ పెట్టడంకన్నా పరిష్కరించే ఎక్కువగా పట్టుదల చూపడం శ్రేయస్కరం. ఈ విషయంలో ఆల్మట్టి ఎత్తును తగ్గించడం; నీళ్ళు లేక ఎండిపోతున్న పంటలను కాపాడడం; నెల్లూరు జిల్లాలు తీవ్రమైన కష్టానికి గురికాకుండా చూడడం.

అవసరమైనంతగా ప్రాజెక్టులకు; రాయలసీమ, నెల్లూరు సేద్యపు నీటి పారుదలకు సంబంధించి ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల వ్యక్తిగత వైఖరులకంటే వివరంగా ప్రధానంగా చర్చించడంవల్ల అవసరమే మేరకు వర్షించడమో చేయిస్తున్నది. నెల్లూరు మెట్టభాగాల్ని ప్రళయ శ్రేయోదృష్టితోనే కావచ్చు; అనంత ఇరిగేషన్ రాష్ట్రమంత్రిగా శ్రీ కల్లూరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలుగుగంగపట్ల గూడూరు వగైరా నెల్లూరుజిల్లా మెట్టప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం ఆంధ్రులకు ఆనందదాయకమే. దీనివల్ల జిల్లాకు కష్టం తగ్గిపోతుందని అనడానికి హేచ్చరించడం జరిగింది. శ్రీనివాసులరెడ్డిగారి ప్రభావంవల్ల కర్ణాటకవాటి ఇతరకాంగ్రెస్సీవారికేకాదు, మన సోదరులైన రాయలసీమవారికే కమ్మటట్టింది. అవిరుగానే కృష్ణపెన్నలకోసం రాయలసీమ వాడుగావించిన ఆందోళన, వారికి వదేవదే ముఖ్యమంత్రిగారిచ్చిన హామీలు కృష్ణాజలాలను ఆంధ్రులు చౌర్యపరం చెప్పేస్తున్నారనే దురభిప్రాయం కల్గించింది. వీటన్నిటి వ్యవహారమే కర్ణాటక ప్రభుత్వంవారి వేడి ఆవేశం.

కృష్ణ జలాలపై హక్కులు, అధికారాలు, అవకాశాలు ఏవేవో వ్యాఖ్యలు కర్ణాటకమైపోయాయి. వాటిని ఇప్పుడు తిరగదోడుకొని వాగ్వివాదాలు దిగడంవల్ల ఆవశరంలేదు; వివాదము, ఘర్షణ ప్రస్తుత పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం అవసరంలేదనివల్ల వివాదము, వైరంపెరుగుతుంది. కర్నాటక ఇరిగేషన్ మంత్రి శ్రీ దేవగౌడ వెలిబుచ్చినట్లు అనేకకాలేకాంతు గుర్తించవలసిన వాస్తవం కాదిది; వ్యక్తిగత దాడులవల్ల, ఎదుర్కొనగలమనే; మన్యాధ్యానంతో పరిష్కారం కావలసిన వాస్తవం. అందుకే, కర్నాటక ముఖ్యమంత్రులు పదవి ఆసీనులుకావడంతో ఆయన ప్రభుత్వం అవసరంలేదనివల్ల వివాదము, సైనికుడుకాదు,

దొంగలున్నారు జాగ్రత్త!

ఆత్మకూరు చుట్టుప్రక్కల గ్రామాల్లో ఇటీవల తక్కువ ధరకే బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసే దొంగలు తిరుగుతున్నట్లు వార్తలందుతున్నాయి; అందువల్ల జాగ్రత్తగా ఉండాలి.

ఆత్మకూరు టౌనుకు చెందిన ఒక గృహిణి దగ్గరకు, పదిరోజుల క్రితం ఎవరో ఒక ఆగంతకుడు వచ్చాడట, పిల్లలు గ్రోవ్ పట్టుకుని తిరిగే ప్యాకెట్ ఇస్తే మైనవన్నా? అతడు చూస్తే వైద్యుల తెలిసిన మహామనిషి, మా పిల్లవాడి జబ్బు నయం చేయించుకోవాలనుకుంటున్నాము అని చెప్పిందట.

తర్వాత రెండు రోజులకు చెప్పినట్లే పిల్లల గ్రోవ్ లేకపోవటంతో ఒక వ్రణముతో వచ్చాడట, ఆ పనమా గృహిణి అతన్ని చూసి తప్పక తప్పదనే, సహజమైన వినయంతో ఇంట్లోకి స్వాగతించి. సకల మర్యాదలు చేసిందట, ఆమెకు క్రొత్త పరిచయం జబ్బు నయం చేయాలంటే 1800 రూపాయలిస్తే దాన్ని చివరిలో నయంచేస్తానని చెప్పాడట. ఇంటి దోషాలు తొలగించడానికి పూజ చేస్తానని హామీ ఇచ్చాడట.

తియ్యటి మాటలకు ఆ గృహిణి లోర్లా

> జిల్లా వార్తలు

పడిపోయినట్లుంది. పూజకు సామగ్రి అంతా సిద్ధంచేసి, అడ్వాన్సుగా 700 రూపాయలు సమర్పించిందట. పూజ రోజుకి బంగారు దండ అలంకరించాలంటే, అదీ చేసిందట.

పూజ మొదలు పెట్టగానే ఆమె స్మారకం తప్పి పడిపోయిందట. లేచి చూసుకునేసరికి ఇంట్లో డబ్బు, వస్త్రాలు, నగలు, స్టీలు గిన్నెలతోసహా విలువైన సామాన్లు అదృశ్యమైనాయట. సకల వైద్యుని వంటకి చెప్పనే అవసరంలేదు.

ఆ విచిత్రసన్నివేశంలో ఆమె ఇంట్లో ఒంటరిగా వుండటం, ఆ గృహిణి దొంగను తేలికగా నమ్మడం, ఎవరికీ ఈ విషయం చెప్పకుండా సైగ్గా వుంటడం ఆశ్చర్యంగా అనిపిస్తోంది.

అంతకు క్రితం ఆత్మకూరులోని ఒక మహిళావక్కీలు కూడా ఇదే ప్రకారం మోసపోయిందని తెలిసింది. దాదాపు మూడువేలు పోగొట్టుకున్నప్పటికీ ఆమెకూడా పోలీసు ఫిర్యాదు చేయలేదు.

ఆత్మకూరు చుట్టుప్రక్కల గ్రామాలనుంచి కూడా ఇటువంటి వార్తలు అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ఎవరో మోసగాళ్ళు వైద్యులుగా చెప్పుకుంటున్నారు పారా! జాగ్రత్తగా వుండటం మేలు.

ఁ ఁ ఁ

ఇందుకూరుపేట తాలూకా, పాపిరెడ్డి పాలెంలో 4 తేదిరాత్రి పెద్ద బందిపోటు యత్నం జరిగింది. అర్ధరాత్రిసమయంలో కేవలం డ్రాయర్లు మాత్రమే ధరించిన 8 మంది మొరటుయువకులు మొదట తోట పల్లి గూడూరులో ఒక కొట్టుపాకంపై దాడిచేశారట. ఈ లోగా చుట్టుప్రక్కల వారు లేచి, గుమికూడడంతో భయపడి

—కొరవ 8 వ పేజీలో

చెడిన బోర్లు- తీరని నీటి సమస్య

అంగట్లో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని వున్నట్లుంది- వెంకటగిరి నీటి సమస్య. తాలూకాలోని 219 గ్రామంలో బోర్లున్నాయి, 75 గ్రామాలకుగాను 650 బోర్లున్నట్లు అధికారుల లెక్క. ఈ లెక్క ప్రకారం చూస్తే వెంకటగిరిలో నీటిసమస్య లేనట్లే లెక్క. పల్లెటూళ్ళల్లా ఎక్కడంటే, వీటిలో పనిచేసేవి పాతికభాగం కూడా లేకపోవడమే.

సమితి అధికారులు వున్నవి పాడు బడుతుంటే, చూస్తూవూరుకొని, కొత్తవి వేయడానికి తహతహలాడుతున్నారు. తెలుగుదేశం ప్రజాప్రభుత్వంలో నిధు లెక్కువున్నాయి కొత్త పనులకి; ఈ వేసవిలో పట్టుమని పది కొత్తబోర్లుకూడా వేయలేకపోయారు. ఫలితంగా గ్రామాల నీటిసమస్య అట్లనే మిగిలిపోయింది.

అధికారులు సమితిలోవున్న బోర్ల న్నింటినీ లెక్కతీసి, ఏవి ఎందుకు పనిచేయడంలేదో వివరాలు సేకరించి, ఒక పథకంప్రకారం చెడినబోర్లన్నిటినీ రిపేరుచేయిస్తే, నీటిసమస్య చాలావరకు తీరిపోతుంది.

ఏటానికి నీటి రిపేరుకోసం మెకానిక్కులుకూడా వున్నారు. వారు ఎక్కడున్నారో, ఎక్కడ, ఎప్పుడు పనిచేస్తున్నారో అధికారులకు తెలియదు. మొన్న 18 తేది సమితి సమావేశం జరిగితే, సర్పంచ్‌లందరికీ ఇదే ఫిర్యాదు.

> వెంకటగిరి వార్తలు

ఆగష్టు నెల వస్తున్నా వర్షాలులేవు. వచ్చే సూచనలుకూడా కన్పించడంలేదు. కాలువలు ఎండిపోయాయి, అధికారులు తక్షణం సహాయ్యక్రుత్తు పనులు ఆరంభించక పోతే గ్రామాలు అల్లాడిపోతాయి.

బంగారుపేట బ్యాంకు వార్షికోత్సవం

వెంకటగిరి తాలూకా బంగారుపేటలో పినాకిని గ్రామీణబ్యాంకు ద్వితీయవార్షికోత్సవం ఇటీవల జరిగింది. వెంకటగిరి సిండికేట్ బ్యాంకు మేనేజరు శ్రీ ఎస్. మహేంద్రనాధ్ సభకు అధ్యక్షత వహించ

—కొరవ 11 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లి.,

Ref. 2.1.62/85/1114 Dated 11-7-85

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్, ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారియొక్క కావలి (ఫోను 641) కావలి నార్త్ (224, సూళ్ళూరుపేట 112) వర్క పేట (85) నెల్లూరు (4840) మండలములోని జీడిమామిడి తోటలను 37 HP.కి తక్కువగాని తమ స్వంత ట్రాక్టర్లతో దున్నుటకు ఈ దిగువ సంతకముదారునిచే సీలువేసిన టెండర్లు 26-7-85 తేది సా॥ 3-45 గం॥ లోపు చేరునట్లుగా కోరబడుచున్నవి, టెండరు ఫారములు, మరియు ఇతర వివరములు పైన ఉదహరించిన ఆఫీసులలోను, మరియు రీజనల్ మానేజర్ నెల్లూరు (ఫోను 3293) గుంటూరు (23789)ల నుండి పొందవచ్చును. సీల్డు టెండర్లను రీజనల్ మానేజరు; ఎ.పి. ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ దర్గామిట్ట, మిలటరీకాలని, నెల్లూరు-524 004 నకు పంపవలెను.

సతీష్ చంద్ర

రీజనల్ మానేజర్

ఎ.పి.యస్.డి.సి (లిమిటెడ్)

నెల్లూరు.

నెల్లూరు Ist అడిషనల్ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

E.P. No. 8/83 S.C.S. No. 20/82

Canara Bank, Nellore represented by its Manager —వాది/D.Hr

1) తొరిసేని రామయ్య వగైరాలు —ప్రతివాదులు/J Dr.

వేలం ప్రకటన

పై నెంబరులో 'బి' షెడ్యూలు జాబితా స్థిరాస్తి పై కోర్టులో 25-7-85 తేది పగలు 10 1/2 గంటల మొదలు సాయంత్రం 5 1/2 గంటల వరకు వేలము జరుపబడును.

బి షెడ్యూలు

నెల్లూరు తాలూకా కమావూరు చవటపాలెం గ్రామములో 2 ప్రతివాది గొరిసేని బలరామయ్యగారికి హక్కు అనుభవములు గల మాగాణి భూముల వివరం,

పట్టా నెం,	సర్వే నెం,	య. సెం,	అనుభవ విస్తీర్ణం
140	8A2/B1	2-38 లో	య, 1-39 న్లు
	7A3/B2	1-65 పూర్తి	య 1-65 ,,
147	563 C	0-60 ,,	య 0-60 ,,
	573 C	0-27 ,,	య 0-27 ,,
147	158 E	1-22 ,,	య 1-22 ,,
482	163	1-92 లో	య 0-78 ,,
			కుల్లా య, 5-91 న్లు

ఈ ఆస్తిమీద రు. 10000/-లు అనుమానం జారీ లోబడి వేలం వేయించవలయును వాది రకు రు. 7000/-లు అమీనా రకు రు. 8040/-

—వి. శేషాచలం, వాదితరపు అడ్వకేటు

జి ప అధికారుల నిర్లక్ష్యంతో కావలి ఐ టి ఐ విద్యార్థుల నోట్లో మట్టిపడింది!

ఎవరికి పుట్టిన బిడ్డవురా, వెక్కివెక్కి ఏడ్వనివి అన్నట్లుంది కావలి జి ప ఐ టి ఐ దుస్థితి. సంవత్సరాల తరబడి గడుల్లో మూలగుతుంటివి శిక్షణ పరికరాలకు తుమ్మదుబ్బిని ఐ టి ఐ ప్రాంతంలో నిండారు. ప్రారంభోత్సవం పేరిట పెద్ద ప్రచారార్భాటంచేశారు. అంతే ఆతర్వాత దాని ఆలనాపాలన పట్టించుకున్నవారులేరు.

ఇందులో నూటఇరవైమంది విద్యార్థు

> చిగురుపాటి మాల్యాద్రి

లకు శిక్షణ వసతులున్నాయి, అంత మందినీ చేర్చుకున్నారుకూడా; కానీ వారందరికీ సరిపడా టీచర్ల నియామకం జరగలేదు. కొన్ని సబ్జక్టులకు అయ్యవార్లు లేకుండానే రెండేళ్ళ కోర్సు పూర్తి చేసేశారు. కాని గ్రేడులకు శిక్షణ ఇచ్చే పరికరాలులేవు. అవి లేకుండానే విద్యార్థులకు పరీక్షలుపెట్టి స్కూలు మంచి తరిమేశారు.

అన్నిటికీమించి ఇక్కడి విద్యార్థులెవరికీ స్టయిఫండ్ ఇవ్వలేదు. వృత్తి విద్యాపథకంక్రింద నెలకొల్పిన ఈసంస్థ ప్రారంభసమయంలో; విద్యార్థులందరికీ స్టయిఫండ్ యిస్తామని వ్రాతమూలకంగా వాగ్దానంచేశారు, కానీ తర్వాతఆవిషయం పట్టించుకునేవారులేరు.

జి. ప స్థాయీసంఘ సమావేశాలలో ఒకటికి నాలుగుసార్లు దీని ప్రస్తావన తెస్తే వచ్చేనెలలో పూర్తిగా చెల్లిస్తామని ఎప్పటికప్పుడు తప్పుకు సమాధానాలు చెప్పారు. అప్పటి కలెక్టర్ కుమారి కె. సుజాతారావుగారు శ్రద్ధతీసుకుని, ఒకసారి సెప్టెంబర్ నెలనుంచి 83 డిసెంబరు నుంచి 84 మార్చివరకు నాలుగునెలల స్టయిఫండ్ (5889) చెల్లించారు. అంతటితో సరి.

దీ పై విద్యార్థులు చేసిన ఆందోళనలు, జి ప సమావేశాలలో ప్రశ్నలు అరణ్యరోదనలై పోయాయి. విచిత్రమేమిటంటే అటు జి పలో కాని, ఇటు సాంఘిక సంక్షేమ కార్యాలయంలో కాని ఈ సంస్థకు సంబంధించిన ఫైళ్ళే సరిగా లేవు. విద్యార్థులకు స్టయిఫండ్ ఇవ్వాలా, ఇస్తే ఏ నిధులనుంచి అన్న విషయమే చిల్పందికి, అధికారులకు తెలియదు. సోషల్ వెల్ఫేర్ అధికారినడిగితే

—కొరవ 11వ పేజీలో



నెల్లూరు నలుచెరుగుల్లో

విమర్శకుడు

కొత్తకలెక్టర్

కొత్తకలెక్టర్ శ్రీ ఆర్ వి హాన్స్ 19 తేది మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరిస్తున్నారు. కొత్తకలెక్టర్‌గారెట్లా వుంటారో తెలుసుకోవాలని అందరి ఆతృత.

జాయింట్ కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్సు

జాయింట్ కలెక్టర్ శ్రీ దయాకర్ గారు 18 తేది నెల్లూరు పాత్రికేయుల సమావేశంలో జిల్లాలో ప్రాజెక్టులు, నీటి సరఫరా సమస్యలపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అయితే ఆ ప్రెస్ కాన్ఫరెన్సు పాత్రికేయులకు విందు మాత్రం ఏర్పాటు చేయలేదు. అవార్త ఏదైనా పత్రికలో చదువుకోండి.

నీటి కరవేకాదు- పురుగులుకూడా!

మంచినీటి కరవుతో నెల్లూరుపౌరులు అల్లాడిపోతున్నారు: అర్ధరాత్రి వేళ లేచి నీళ్ల కోసం కొళాయిల్లో చుక్కనీరు రావటంలేదు; ఎంత కాసేపు వేచినా ఎండిపోయిన నాళాలు ఎండిపోయాయి. కొన్ని ప్రాంతాలవారికి బకెట్ వదలిపెట్టి పోవటంతప్ప గత్యంతరం కనపడటం లేదు.

నీటికరవే ఇంత ఆందోళనకరంగా వుంటే; కొన్ని కొళాయిల్లో వచ్చే ఆ కొద్దిపాటి నీరుకూడా పురుగులమయం, త్రాగడానికి నీళ్లు తెస్తుంటే, తెల్ల పురుగులు అవాక్కయ్యేలా కదలాడుతున్నాయి. అవి త్రాగిన మనుషులు ఏ రోగాలకైనా గురికావచ్చు. ఈ సమస్య బక్కెట్లో నీళ్లు నిల్వచేసినా, చీమలు పురుగులు ముంచుకొస్తున్నాయి. ఈ మురికినీరు, మురుగునీరు తాగి పౌరులు ఇంకేమేమి రోగాలకు గురికానున్నారో ఎవరికి తెలుసు?

అసలు మున్సిపాలిటీలో ఆరోగ్యశాఖ అనేది బ్రతికివుందా? అది పని చేస్తుంటే కొళాయి నీళ్లలో పురుగులెట్లా వస్తాయి? నీళ్లు ఎట్లా బ్రతికివుంటాయి? నీళ్లల్లో పురుగులమూలంగానేకాదు; ఎక్కడ చెత్త, ఎక్కడ మురికి అక్కడ పేరుకొనిపోయివుండటం దాన్నిబట్టికూడా ఆరోగ్యశాఖ లేదు. అసలు మున్సిపాలిటీయే బ్రతికివుందా అనే సందేహం కలుగుతున్నది. చెత్తకుప్పలు, మట్టిదిబ్బలు, పందిపెంటలు పేరుకొనివున్న కొన్ని ప్రదేశాలను మా దృష్టికితెస్తూ వ్రాస్తు- 2వ వార్డులోని కుమ్మరివీధి: సాకలివీధి; జెండావీధి: పాలెంవీధి; వీవర్సుకాలనీ; మార్కెటింగ్ సొసైటీ వెనుకభాగం; వనబుసేట గుడి ఎదుటిప్రదేశం; శాకల్లవారివీధి వగైరా వన్నెగొండులు సంతకం చేసి పంపారు. పైన వుదహరించిన ప్రదేశాలను కమీషనరుగారు ఒకసారి చూడటం బాగుంటుందని ఆ ప్రాంతాలవారు కోరుతున్నారు. మున్సిపాలిటీ సర్వమూరాసే అయినవ్వుడు కమీషనర్‌గారిని చూడమని కోరవలెనా? టవున్‌లోని వివిధ ప్రదేశాలను చూడటం ఆయన ధర్మంకాదా?

మున్సిపల్ అనారోగ్యాలకు పారిశుద్ధ్యాన్నిగూర్చి శ్రద్ధ వహించడానికి వ్యవధి వుండదు: నీళ్ళపాలు వ్యాపారులు మంచి దుమ్ము తిను బండారాలు అమ్మకందార్లపైన అందరిమంది మామూళ్ళ దండకాలతే వారికివున్న సమయం చాలటంలేదు. అటువంటి పరిస్థితికి మంచినీళ్ళలో పురుగులు, మురికి కూపాలుగా వున్న పందుగొందులు ఎట్లా కనపడతాయి? పౌరుల ఆరోగ్యాన్ని బలి చేస్తున్న మున్సిపాలిటీ నేతం క్షమార్హమైందికాదు!

ఎన్జీఓల భజన- నాయకుడి రాజీనామా

నాదెండ్లతాలూకా ఎన్ జీ ఓ సంఘం అధ్యక్షపదవికి శ్రీ ఉమామహేశ్వరరావు రాజీనామాచేశారు. ఇటీవల మచిలీపట్నంలోజరిగిన సంఘ సమావేశంలో రాష్ట్రనాయకులు, అత్యున్నత లక్షల ఎన్ జీ ఓ ల ఆత్మగౌరవాన్ని బలిపెట్టి ఎన్ టి ఆర్ కు భజనచేసి అందరి వరుసా తీసినందుకు నిరసనగా ఆయన రాజీనామా చేశారు.

ఒక్క ఐదరు పనేకాదు. ఇటీవల ఎన్ జీ ఓ నాయకుల రోతణి చిత్రంగా మారిపోయింది. మొన్నమొన్నటివరకు ఉద్యోగుల ద్రోహిగా చిత్రించి, రౌడా రౌడా వివాదాలుచెప్పిన వీరు, ఇప్పుడు అదే ఎన్ టి ఆర్‌ను దేవుడిగాస్తుతించి, భజనకీర్తనలు పాడుతున్నారు పోరాటమే ఊపిరైన ఎన్ జీ ఓ సంఘాలుకూడా పాదపూజలకుదిగితే చెప్పేదేముంది?

నెల్లూరు లయన్స్

నెల్లూరు లయన్స్ క్లబ్‌కు కొత్త కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడుగా డాక్టర్ సాయిరాజ్, కార్యదర్శిగా శ్రీ డి సుధాకరరెడ్డి, కోశాధికారిగా శ్రీ కె. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు వర్రేపల్లి మల్లికార్జునరావు, టి వి వర్మ, రావు సి ఎల్ రెడ్డి ఎన్నికైనారు.

లియోక్లబ్ అధ్యక్షుడుగా శ్రీ ఆనంద సాయి, కార్యదర్శిగా కె. ఎల్. కృష్ణమూర్తి. లయన్ లేడీస్ అధ్యక్షురాలుగా శ్రీమతి డి. విజయలక్ష్మి కార్యదర్శినిగా శ్రీమతి రత్నమ్మ ఎన్నికైనారు.

లయన్స్‌చేత మాజీగవర్నర్ శ్రీ సౌమిత్రి లేదీ లయన్స్‌చేత శ్రీమతి దగ్గుబాటి వెంకటకృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో ఎముకలవ్యాధి చికిత్సాశిబిరం నిర్వహిస్తామని డాక్టర్ సాయిరాజ్ చెప్పారు.

వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘం

వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘానికి హోరాహోరీగా 12 తేది జరిగిన ఎన్నికల్లో ఎబివిపి అన్నిస్థానాలూ గెలుచుకుంది. అధ్యక్షుడుగా శ్రీ కె. శ్రీధరరెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఎ. జనార్ధనరాజు, కార్యదర్శిగా శ్రీ వి. పట్టాభిరామరెడ్డి, ఆటలు, కళల కార్యదర్శులుగా ఎ. మహేశ్ కుమార్, టి రాజశేఖర్, మహిళా ప్రతినిధులుగా పి శాంతి, ఎ. రోస్ మెలిసియా గెల్చారు. అందరూ ఎబివిపి అభ్యర్థులే:

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన ఎన్ ఎస్ ఐ యు, మార్క్సిస్టుల ఎస్. ఎఫ్ ఐ కలిసి పోటీచేసి చిత్తుచిత్తుగా ఓడిపోయారట. పదవులకోసం ఆరాటపడటం, అగ్రస్థానం చేయడం తప్ప ఎన్. ఎస్ ఐ యు. విజయకుమారరెడ్డి విద్యార్థులదగ్గర జీరోగావున్నట్లున్నాడే?

గూడూరు విద్యార్థి సంఘం


గూడూరు ఎస్. కె. ఆర్. ప్రభుత్వ కాలేజి విద్యార్థి సంఘానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడుగా శ్రీ ఎం. వెంకటేశ్వరనాథచౌదరి, కార్యదర్శిగా శ్రీ టి. శివాజి, సహాయ కార్యదర్శిగా శ్రీ వి హెచ్. శ్రీనివాసులురెడ్డి, ఫైన్ ఆర్ట్స్ కార్యదర్శిగా శ్రీ బి. సతీష్‌కుమార్ ఎన్నికైనారు. వీరంతరూ ఎస్. ఎఫ్ ఐ.

—కొరవ 8 వ పేజీలో

కలర్ మరియు బ్లాక్ & వైట్ టి.వి.

సాల్డైర్

దక్షిణ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న టి.వి.



- బిల్ట్ ఇన్ డ్యుయల్ స్పీకర్స్
- బిల్ట్ ఇన్ స్టెబిలైజరు
- వి సి ఆర్ వీడియో కనెక్షన్
- అతి తక్కువ ధర

సేల్ అండ్ సర్వీస్

ఆథరైజ్డ్ డీలర్లు | ఫోన్ : 5428

స్టీరియో సౌండ్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

(ఇండియన్ బ్యాంకు ఎదురుగా)



డయనోర

రిమోట్ కంట్రోల్‌సదుపాయంతో రంగుల టివి

అన్ని మోడల్స్‌లో

పోర్టబుల్, బ్లాక్ & వైట్ టివిలు

స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చితీసుకోండి

ఆథరైజ్డ్ డీలర్స్

రామకృష్ణ ఎలక్ట్రానిక్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 3919

DYANORA

CT 212 & CT 402 PL

MARK I, MARK II

సియర్స్



కలర్ టివి

(టి వి మొత్తం విదేశీ తయారీనే; రిమోట్ కంట్రోల్ అదనం)

విశిష్టమైన ఉత్కృష్టమైన నాణ్యత నాజూకుదనం సియర్స్ ప్రత్యేకత

మంచి టీ వి కోసమే మీరింతకాలం ఎదురుచూస్తుంటే, అది- ఇదేనని నమ్మండి.

ఫ్యాక్టరీ ఇంజనీర్లవే నెల్లూరులో నే సర్వీసింగు సదుపాయం వుంది.

ఈరోజే రండి - మీ ఇంటికి అందం తెచ్చే టి వి తీసుకోండి.

సాయినాధన్ అండ్ కో.,

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 5078



రాజ్యలక్ష్మి గుండెలపైనుంచి 'ఓ ఇంటి కాపురం' గుట్టుమట్లు నేర్చుకుంటున్నాడు శరత్‌బాబు!

సినిమా రంగాన్ని పీడిస్తున్న నల్లధన పిశాచి!

మన ఆర్థికవ్యవస్థనెంత దెబ్బతీస్తున్న నల్లధనాన్ని అరికట్టడానికి రాజీవ్‌గాంధీ తీవ్రప్రయత్నం చేస్తున్నారు. దాని వ్యాప్తిని అరికట్టడం కన్నా దాని కేంద్ర స్థానాన్ని కూకటివేళ్ళతో పెళ్ళగించటం ముఖ్యావసరం.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో ధాన్యవర్తకులు, బ్లాకుమార్కెట్ వ్యాపారులు, ఇంకా రాలమంది వాణిజ్యవేత్తలు వ్యాపారులను విపరీతమైన ధరలకు చీకటి బజారులో విక్రయించి లెక్కకురానంత డబ్బును దాచేసుకున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించాక ఈ నల్లధనపిశాచి పెరుగుతూ పోతుందని అంచనా. 1983 లో 31,584 కోట్లరూపాయలు వున్నట్లు అంచనా కాగా 1984 లో 36,786 కోట్లు వున్నట్లు ఆర్థిక శాఖామాత్యులు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ తెలిపారు.

ఈ నల్లధన పిశాచి అన్ని వాణిజ్య రంగాలలో వలెనే సినిమారంగంలో కూడా విస్తరిస్తోంది. నేడు సినిమారంగం నల్లధనానికి ఆశ్రయ స్థానాలలో ఒకటని కొందరు చిత్రనిర్మాతలు అంటున్నారు. ప్రదర్శించే థియేటర్లమంది కూడా చిత్రాలకు నిర్మాతలు ఈ పిశాచి నల్లధనం వ్యాపించింది. నిర్మాతలు ప్రొడ్యూసర్ల నుంచి తీసుకున్న బ్లాక్ చెల్లించేవి ఉన్నదిగా నల్లధనరూపంలోనే నటీనటులకు, సాంకేతిక నిపుణులకు చెల్లి మొత్తంలో ఎక్కువభాగం నల్లధనం కాదు. ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు.

40-45 ఏళ్ళక్రితం సినిమారంగంలో ఈ నల్లధనం విహారం అంతగా ఉండేది కాదు. ఆరోజుల్లో నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ నెలజీతంమీద పని చేసేవారే. ఆతర్వాతే చిత్రానికి ఇంత మొత్తమనే పద్ధతివచ్చింది. అప్పటికి ఎవరి పారితోషికాలూ ఆకాశాలనంటేవి కావు. అయినా, టాక్సు నిబంధనల ప్రకారం వాళ్ళకు ఆదాయపుపన్ను ఏమాత్రమైనా వారు వడిపోవ ఇక్కడకూడ ఇవ్వడానికి కారు. దానికితగ్గట్టు ఎక్కువమొత్తం ఆదాయపుపన్నుగా చెల్లించడానికి నిర్మాతలు ప్లాన్లు కొందరు తీసుకోవడం మొదలెట్టారు. ఇక ఇదిఒకసారి దాచేవరకు నిర్మాతలు అయోమయావస్థ వర్ణాలు. వర్తకులకోసం వాళ్ళకూ ఫైనాన్సియర్లనుంచిగాని, వంపిణీదారులనుంచి అద్వాన్సుగాగాని తన రూపేణా తీసుకోవటానికి అగత్యం ఏర్పడింది. ఇలాఇది అన్నిశాఖలకూ క్రమంగా వ్యాపించింది. 1950 తర్వాత పెద్దఎత్తులు వేయసాగింది.

పైగా ఆరోజుల్లో శాశ్వతమైన థియేటర్లను నెలకొల్పడానికి ఇప్పటిలా నుయానంగా లైసెన్సు ఇచ్చేవికావు. నిర్మాతలుగాని, పంపిణీదారులుగాని తమ చిత్రాలను పోటీలపడి థియేటర్లలో విడుదలచేసేపరిస్థితిఏర్పడేసరికి థియేటర్లవారికి దక్షిణాలో పక్కంటేనే వద్దని చెప్పి, విపరీతంగా అద్దెలు తీసుకోవడం మొదలుపెట్టారు. నిర్మాతలూ, పంపిణీదారులూ థియేటర్లకు తమవంతు డబ్బును ఇచ్చినా కూడా నల్లధనంలో చాలవంతు ఎక్కువ ఇచ్చే, ఇక వినోదపుపన్ను ఎక్కువగా ఉండా వుండడంకోసం ...

—కాకవ 10 వ పేజీ

> **మా మద్రాసు సినీప్రతినిధి**

సుజాతపై సాటి నటీమణుల దుష్ప్రచారం

సుజాతను ఎవరైనా చిత్రంలో బుక్ చేయడానికి వెళ్తే ఆమె ఫలానా పాత్ర అయితేనే ఒప్పుకుంటుంది అంటూ ఆమె గురించి కొందరు ప్రచారం చేస్తున్నారు. "అలాంటప్పుడు ఆమెనే బుక్‌చేయాల్సినవసరం ఏమొచ్చింది?" అని కొందరు కాకలు తీరిన నిర్మాతలు అంటున్నారు. చెప్పుకోవడం, నిర్మాతలు అవివేకంగా మాట్లాడుకోవడం జరుగుతుంది. "మావాళ్ళ అడిగినప్పుడే హీరో ఎవరు, దైరెక్టరు ఎవరు, నిర్మాతకున్న స్తోమత ఏమిటి, వగైరా విషయాలను అడుగుతుంది, తరువాత అందులో వారికి ఏలాంటిది అని చూస్తుంది" అంటూ కొందరు అంటున్నారు.

> సినీమా యాలోకంలో
> ఇది సహజమేకదా!

అడుగుతారు, అది తప్పేమి కాదు ఎన్నో ఏళ్ళ అనుభవం ఉన్నవారు. అయినాకూడా నిర్మాతలను చక్కని కథలను ఎంపికచేసుకుంటుంది. అసలు సంగతి ఏమిటంటే కొన్ని పాత్రలు ఏమీలేని పిక్చర్లు రెండు మూడు సమయంలో వాళ్ళ నిర్మాతలనుంచి రాజీపడిన మొత్తం అందరూ కొందరు ఎన్నోసార్లు దోచుకొనడం కూడా చేశారు. మిగతావాళ్ళలా యూనిటు వాళ్ళతో అవసరానికి మించి నాటకాలు ఆడదు. అయితే చిత్రం విడుదలయ్యాక ఎవరి కారణం ఏమి జరిగిందో ఆలోచించి, పైగా కొందరు నిర్మాతలకు డబ్బు అప్పుగా ఇచ్చింది కూడా కొన్ని సందర్భాలలో అడుగుతున్నారు. అలాంటి కొందరు నిర్మాతలు తన గురించి ఎవరికైనా చెప్తే దానిని చాలా తేలికగా తీసుకుంటుంది కాని, సుజాత ఇలా చెప్పదు. ఎవరి తప్పు వారిదే అనే ధోరణిలో ఉంటుంది ఆమె. వ్యాపారంలోకూడా నిలదొక్కుకుంది. ఆమె ప్రచారం మీద దుష్ప్రచారం చేసే వాళ్ళ గురించి మాత్రం ఎంతో బాధపడుతుంటుంది. ఎన్నో విద్యాలయాలకు తమ్ముడు ఇచ్చిన ఎంతోమంది సినీ కళాకారులకు, రాష్ట్రాలకోసం ఇంకా చేయవలసింది చేసింది.

కానుకోలుదారులకు కాస్తి

దాదాపు కోటిరూపాయల వ్యయంతో తయారైన ఒక చెప్పలేని "స్వరాభిషేకం" చిత్రాన్ని అరుదైన కొన్నాళ్ళ చాలా మంది కాగితాలపై విడుదల కాపీలు కొట్టేసిన సంఘటనకు సంబంధించి పోలీసులు చర్య తీసుకున్నారు. "నేను ఐదు చిన్న పిక్చర్ల ద్వారా సంపాదించిన డబ్బును 'స్వరాభిషేకం' ప్రొడక్షన్‌లో" అని మొత్తం పెట్టాను ఒక కొన్నాళ్ళ దొంగతనం జరిగింది. టూరింగు నిర్మాతలు మరికొందరు.

కాకపోతే అలిండియా రేడియో తో పోల్చిచూస్తే మన తెలుగు సినిమాలన్ని మార్కెట్టుకు కోటిరూపాయలు ఒక కొల్లగొట్టింది. ఎవరికో ఎక్కువ నమ్మకంగా టాక్సీలు, ఫోన్లు అన్నిరోజులు పెట్టాలి దక్కేటట్టు అప్పుడు దొంగ కాపీలకు అందకుండా వస్తుంది ప్రయోజనమేమిటి?

సెక్స్‌నటి విద్యార్థులకు శిక్షణయిస్తే?

విజయలక్ష్మి అనే నటి ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణపొందింది, కాస్ట్యూమ్స్ చదువుకున్నది. ఈ అమ్మాయి తల్లి ఆలంకరణకన్నా "టెగులు కలిగిన" వగైరా చిత్రాలలో నాయికగా నటించింది. ఎంత ప్రయత్నించినా విజయలక్ష్మికి మంచిపేరు అభించలేదు. చివరకి సెక్స్‌డాన్సర్‌గా రెండు మూడు చిత్రాల్లో వేసినా రాణించలేకపోయింది. ఇటీవల ఈమెకు మద్రాసు ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షకురాలిగా తాత్కాలిక అవకాశం లభించింది (ఈమెను మించిన ఇన్‌స్టిట్యూట్ వాళ్ళకు లభించలేదేమోపాపం) అనుభవం లేకుండుటవల్ల విజయలక్ష్మి చక్కగా బోధించేదికాదు. పైగా, ఈమె సెక్సీ డాన్సర్‌గా నటించిన చిత్రాలు చూసిన స్టూడెంట్లకు ఈమె పట్ల అగౌరవంకల భావం ఏర్పడింది. వాళ్ళు డిగ్రీ కొంటె ప్రశ్నలను అడుగుచెప్పలేక కొన్నసార్లు, ఒకసారి క్లాసులు తీసుకునేటప్పుడు ఇంటిదగ్గరకూడా, వాళ్ళ స్టూడెంట్లు ఒకరోజు గొడవ, చివరకి విజయలక్ష్మి అక్కడ్నుంచి తప్పుకోవాల్సివచ్చింది.



పెళ్ళిమాటచెప్పగానే సుధాకర్ మెడ అన్ని వంకరలెందుకు తిరిగిందో చెప్పా? అని సంభ్రమ పడుతూ 'పెళ్ళి పెళ్ళి పెళ్ళి' ...

శివాజీ సహృదయత

శివాజీగణేశన్, అనుమతికోసం ప్రతు కళకు పటించిన చిత్రం అన్నీ ప్లాన్లు అయ్యాయి. అప్పుడు నెరవైరు శివాజీగణేశన్ దగ్గరకొచ్చి, "మీరు, మీ అబ్బాయి మా చిత్రంలో నటించాలి" అని కోరారు. "నమ్మకంగా, మా అబ్బాయివిగాని- ఇద్దరిలో ఎవరో ఒకరిని బుక్‌చేసుకోండి, ఇద్దరినీకలిపిబుక్‌చేసి. మీరు నష్టపోవడం నాకిష్టంలేదు" అని ఇంత పెద్దలకొద్ది వట్టు చెప్పుతమేకాక, తనను బుక్‌చేసిన ఒకచిత్రంలో సుకేష్‌ను, మరోచిత్రంలో ప్రభుకేను బుక్‌చేయమని సలహా ఇచ్చారు. ఇలా నిర్మాతల బాగుకోసం మనతెలుగువాళ్ళలో ఎందరున్నారు?

"ఉదయం"

విప్లవపంతాలోగాని, కాంతి ... మార్గంలోగాని ఏవిధంగానైనా నంచు మరమ్మత్తు చేయడానికి పూనుకునే స్వాతంత్ర్యుడు ... కూడా, కానీ ఏనాటికైనా న్యాయం ... ఇంటికి ... చెప్పే "ఉదయం" చిత్రాన్ని కోటి ... శ్యామ్ ... తెలుగు రెడ్డి నిర్మించారు. కాకర, రామారావు, ... వారు, కత- సిద్ధమాళో, మాటలు వి. ఎస్. ... నారాయణరెడ్డి, ... ఇంటింట; పనిపెట్టు- టి, గోపి ...

ఇదిగో! కొత్త

ప్రెస్టేజ్
Prestige
ఫోన్: 4212
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి నెల్లూరు
NAGA



గుబురు పొదల మాటున గుసగుసల భాషలో భామప్రియకు ప్రేమపాఠాలు బోధిస్తున్నాడు రాజేంద్రప్రసాద్-ప్రేమించు పెళ్ళాడు లో!

...సెక్స్ మ్యాగజైన్లు పసిడి వ్యాపారమైంది

...ఇదివరకు కొన్ని రాష్ట్రాలు ప్రభుత్వం ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్లు పేవి. ఆ తర్వాత ...లో ఫిలిం ...వాడు, మరికొందరు రికైటయిన ...లు ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లు పెద ...మొదలెట్టారు. ఈమధ్య హైదరా..., విజయవాడ, మరికొన్ని నగరా... కూడా ఈ ఇన్‌స్టిట్యూట్‌లు ... గుల్లా ... మా మా లు ...టోరియల్ కాలేజీల్లాగా ఈ ఫిలిమ్ ...స్టిట్యూట్ల ఆదాయం చాలా బాగా ...టుందట.

...కాస్త కమ్మమక్క చక్కగా వుండే ...గికంతా ఏ కృష్ణో, ఏ శ్రీదేవో అయి ...వాలని ఆశ మద్రాసుకో, హైదరా...కో వెళ్ళి ప్రయత్నాలు చేస్తారు. పని ...పోయేవరికి ఈ ఫిలింఇన్‌స్టిట్యూట్ల ...ప్రయోజనం ఏమైనా వుంటుందేమో ...చేర్తారు. ఏ చిన్నమాటో తీసుకుం...దు. అంతటితోనరి దానితో తృప్తి ...పోవాల్సిందేగాని పెళ్ళికి ప్రధాన ...ప్యాటితెవ్వరూ యివ్వరే కదా!

ఈ ఫిలిమ్ఇన్‌స్టిట్యూట్ నడిపేవారికి ...ఒకటి మాత్రం బ్రహ్మాండంగా వుంటోంది. అప్లికేషన్‌ఫామ్ గ్గర్నుంచి చివరిన పరీక్ష రుసుములవరకు పెద్ద మొత్తాన్నే వసూలుచేస్తున్నారట.

అమాయకులైన యువతీయువకులకు ఆశలు పెట్టి డబ్బుగుంజే ఇలాంటి ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లను ఓ కంట కనిపెట్టే బాధ్యత ప్రభుత్వానికి కూడా వుంది.



కళాభారతి కార్యక్రమంలో భామాకలాపం ప్రదర్శిస్తున్న ఏలూరు నర్తకి బాలాత్రిపుర మందరి

నిర్మాతల కడగండ్లు

దాదాపుగా పెద్దతారలు అద్వాన్నపు ...పైకాల్షి, ఆతర్వాత సమాధానం చేసేవాళ్ళు అంతా బ్లాక్‌లోనే. దీనికి తెల్కాపర్క వుండదు చిత్రం పూర్తయ్యేవరకు వైట్‌మనీ పుచ్చుకునేటప్పుడే ...మిక వంతరం పెట్టడం మామూలు. ఒక తార మాత్రం "ఇచ్చే పేమెంట్ బ్లాక్ మొత్తం ఎక్కడ వుద్చుకున్నావ? మీ లెక్క తప్పు మీకు ...వడిపేము ఇవ్వాలి" అని దబాయించి అంగీకరించి బ్లాక్‌మనీకన్నా ఎక్కువే గుంజాయిస్తుందట. గత్యం తరంలేక ఆమె చెప్పినంత బ్లాక్‌మనీని నిర్మాతలు చెల్లిస్తూనేవున్నారు. ఇత్తిలేక

...జయమాలిని అనూరాధ ...పగపట్లు

"ఇప్పటికి అంతర్జాతీయంలో నేనంటే ...తో మోజుపడి చస్తారు" అని జయ...మాలిని. "నేను లేకపోతే మీ ఏ కృష్ణా ...గా అడరు" అని అనూరాధ. గొప్పలు ...చెప్పుకోవడమేకాక ఈవిషయమై ఒక ...సారి గొడవపడ్డారు కూడా. 'జయమాలి...ని కటీయా?' అనేది అనూరాధ ...ఇటీవల జయమాలిని మద్రాసు టి.నగర్ ...లో ఒక ఇంగ్లీషు షాపులో ... పెట్టించి-లేపి సినిమా భామలు ...దగ్గరికి ఈ వ్యాపారంవల్ల ... ...లేక ...కోవచ్చని, ఆ విషయంతెలిసి ...అనూరాధ ఎంతో అసూయచెంది, ...కొద్ది నైలంతమ్ములోనే అనూర 'ట్రాపి...కింగ్ ...' సంస్థను నెలకొల్పింది. ఇప్పుడు ఎవరికి ఎవరు పోటీ?

ఎ. వి. ఎం సంస్థ నిర్మించే రెండు చిత్రాలు

మళ్ళీ ఆమెనే తరువతిచిత్రంలో బుక్ చేసుకుంటూనే వున్నారు. ఏందుకంటారా?

ఇటీవల శ్రీ సారథి స్టూడియోస్ వారితో కలిసి చిత్రాలు నిర్మించిన ఎ. వి. ఎం. ప్రొడక్షన్స్ సంస్థ వ్యయంగా రెండుచిత్రాలను తయారుచేస్తూంది.

కోర్టకాటుదాలకాలంలో స్వతంత్రంగా కొడుకులుగా ద్విపాత్రలు నిర్వహించే 'బంధం' చిత్రంలో రాధిక, నూతన ప్రసాద్, శ్రీధర్, కె. విజయ, రమాప్రభ, తదితరులు నటిస్తున్నారు. మాటలు- పూసల, సంగీతం- చక్రవర్తి, కెమెరా- ఎ. డి. ప్రసాద్, కూర్పు- డి. రాజగోపాల్, స్క్రీన్‌ప్లే దర్శకత్వం- రాజా చంద్ర.

విజయశాంతి, శశికళ, అర్జున్ పాల్గొనే "నాగదాల" చిత్రానికి సంగీతం- చక్రవర్తి, దర్శకత్వం- రామనారాయణ.

